

# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 187 పేజీలు : 8 వెల : రూ.2/- ఆదివారం 02 ఆగస్టు 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


### భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# కొత్త రన్‌వే

- స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఎపి అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం






**విజయనగరం,మన జనప్రగతి ఆగస్టు 01:** స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయ న్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. మిగతా2లో...

### ఉత్తరాంధ్ర కలలకు

# రెక్కలొచ్చాయ్

- హేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారు
- కష్టాల్లో ఉన్న ఎపిని ఆదుకున్న ప్రధాని మోడీ
- పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన ప్రధాని
- ఉత్తరాంధ్ర దిశ మారబోతోందని చంద్రబాబు వెల్లడి



**విజయనగరం,మన జనప్రగతి ఆగస్టు 01:** భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని

మిగతా2లో...

### నవ్యాంధ్రుల ప్రయాణంలో

## ఇదో కీలక ఘట్టం

- భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉపాధి అవకాశాలు
- కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



2లో

### దేశాన్ని వికసిత్ భారత్‌గా

# నడిపిస్తున్న మోడీ

- భారత్ ప్రగతిపథంలో పయనించడానికి అహర్నిశలు శ్రమ
- చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఆంధ్రా
- భోగాపురం సభలో పవన్ కళ్యాణ్



**విజయనగరం,మన జనప్రగతి ఆగస్టు 01:** 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాకారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్స వంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. భారత్‌ను ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తున్న నేత ప్రధాని మోదీ అని తెలిపారు. దేశాన్ని మోదీ మిగతా2లో...



## ఎర్రబస్సు కాదు..ఎయిర్ బస్సులు వాలుతాయ్

- కళ్లు తెరచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుంది
- భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్
- ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చారన్న లోకేశ్

**విజయనగరం,మన జనప్రగతి ఆగస్టు 01:**ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి

మిగతా2లో...

### ప్రాణం కోసం 5,839 మంది

# ఎదురుచూపు!

- బ్రెయిన్ డెడ్ దాతలే వేలాది మందికి ఆశాకిరణం
- దేశం(2025)లో ఆరో స్థానానికి ఏపీ..
- గత ఏడాది 93 మంది దాతలతో 301 అవయవ మార్పిడులు
- ఈ ఏడాది ఇప్పటివరకు 56 మంది నుంచి అవయవాల సేకరణ
- ఆగస్టు 3 అవయవదాన దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం చర్చించాలి
- మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- జీవన్ ధాన్ ఆధ్వర్యంలో వైజాగ్ లో ప్రత్యేక కార్యక్రమం



**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 01:** రాష్ట్రంలో అవయవ మార్పిడి కోసం వేలాది మంది ప్రాణాలతో పోరాడుతున్నారు. జీవన్‌దాన్ తాజా గణాంకాల ప్రకారం 2026 జూలై 1 నాటికి మొత్తం 5,839 మంది వివిధ అవయవాల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మూత్రపిండాలు, కాలేయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వారికి బ్రెయిన్ డెడ్ (మెదడు మరణం)చెందిన వ్యక్తుల కుటుంబాలు తీసుకునే అవయవదాన నిర్ణయమే కొత్త జీవితం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతుండటంతో అవయవ మిగతా2లో...

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# సింహద్వారం.. భోగాపురం

విమానాశ్రయ విశేషాలు ప్రధానికి వివరించిన రామ్మోహన్

విమానాశ్రయంలో కలియతిరుగుతూ వివరాలు వెల్లడి



**భోగాపురం,మన జనప్రగతి ఆగస్టు 01:** ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మిగతా2లో...

### స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు

# చేయడం కాదు

- సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే
- చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య
- దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత




2లో

# భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

(మొదటి పేజీ తరువాయి)

13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట,



రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావం తులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి‘ అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభిం చారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభిం చారు. రూ.27 కోట్లతో పెంచల కోన- ఎర్రపాడు హైలె వల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతోపాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్రలో అన్నిరకాల వనరులు ఉన్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడికే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేశాన్ని మోదీ 12 ఏళ్లుగా సమర్థంగా నడిపిస్తున్నారని సీఎం కొనియాడారు. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చే ఘనత మోదీదేనని ప్రశంసల వర్షం కురిపించారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారని తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా చేశారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని వెల్లడించారు. మోదీ లాంటి నేతను తన రాజకీయ జీవితంలోనే చూడలేదని అన్నారు. నేషన్ ఫస్ట్ అనే ప్రధానిని తొలిసారి చూస్తున్నామని చెప్పారు. 2047లోగా ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా భారత్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్‌ే ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారు. తొలి అడుగు వేసిన అశోక్‌గజపతిరాజు, నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ ఇక్కడి వారే. భోగాపురం ఎయిర్‌పోర్టుకు నాడు కొబ్బరికాయ కొట్టింది మనమే.. నేడు గుమ్మడికాయ కొట్టింది మనమే. ఈ విమానాశ్రయంతో ఈ ప్రాంతం దశ, దిశ మారతాయి. ఉత్తరాంధ్రకు గూగుల్, స్టీల్ కంపెనీతో పాటు చాలా సంస్థలు వచ్చాయి. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ఇన చూశాం. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన వ్యక్తి మోదీ. పోలవరం, రైల్వే జోన్, విశాఖ ఉక్కును కాపాడిన వ్యక్తి మోదీ. ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయి. రూ.2,784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి అండగా నిలబడ్డారు. 2028 నాటికి అమరావతి మొదటి దశ పనులన్నీ పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ప్రధాని మోదీ .. 12 ఏళ్లుగా దేశాన్ని సమర్థంగా నడిపిస్తున్నారు. ఈ దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. పరిపాలనలో అవినీతి ఆరోపణలు లేకుండా ముందుకెళ్తున్నారు. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా అరికట్టారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉంటోంది. ఇలాంటి నేతలను నా రాజకీయ జీవితంలో చూడలేదు. ప్రతి విషయంలో నేషన్ ఫస్ట్ .. అనే ప్రధానిని తొలి సారి చూస్తున్నా. భారత్.. 2047లోగా ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారుతుందని సీఎం అన్నారు.

# ప్రాణం కోసం 5,839 మంది ఎదురుచూపు!

(మొదటి పేజీ తరువాయి)

మార్పిడి సేవలు కూడా విస్తరిస్తున్నాయి. గత ఏడాది 93 మంది బ్రెయిన్ డెడ్ దాతల ద్వారా ఏకంగా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగి జీవన్‌దాన్ చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. వైజాగ్ లో అవయవ దానంపై జీవన్ దా న్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పాల్గొననున్నారు రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023లో 41 మంది దాతలు నమోదు కాగా, 2024లో 66 మందికి, 2025లో రికార్డు స్థాయిలో ×93 మందికి×చేరింది. ఈ ఏడాది జూలై 24 నాటికే 56 మంది దాతలు నమోదయ్యారు. ఈ పురోగతితో బ్రెయిన్ డెడ్ అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఆరో స్థానం సాధించింది. గతంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అవయవ మార్పిడి సేవలు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది.గతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే ఎక్కువగా పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు విజయవాడ, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా విజయవాడ పరిధిలో బ్రెయిన్ డెడ్ దాతల నుంచి జరిగిన మూత్రపిండ మార్పిడులు 2024లో ఎనిమిది మాత్రమే ఉండగా, 2025లో 42కు పెరిగాయి. జీవన్‌దాన్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న వారిలో అత్యధికంగా మూత్రపిండాల కోసం ఎదురుచూస్తున్నవారే ఉన్నారు.మూత్రపిండాలు× 3,715 మందికాలేయం 2,009 మందిగుండె 96 మందిఊపిరితిత్తులు 15 మందిక్లోమగ్రంథి 4 మందిబ్లడ్ గ్రూపుల వారీగా చూస్తే ఓ' గ్రూప్‌కు చెందిన 2,600 మంది, 'బి' గ్రూప్ 1,721 మంది, 'ఏ' గ్రూప్ 1,179 మంది×, 'ఏబి' గ్రూప్ 339 మంది అవయవాల కోసం ఎదురుచూస్తున్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం అవయవదానంపై చర్చించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. "బ్రెయిన్ డెడ్ అంటే మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిన పరిస్థితి. ఇది కోమాతో పూర్తిగా భిన్నం. కోమా నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది. కానీ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తిరిగి కోలుకునే అవకాశం ఉండదు. అలాంటి పరిస్థితిలో కుటుంబం తీసుకునే అవయవదాన నిర్ణయం గరిష్ఠంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడుతుంది. ప్రస్తుతం 5,839 మంది దాతల కోసం నిరీక్షిస్తున్నారు. అందుకే ప్రతి కుటుంబం ముందుగానే అవయవదానంపై అవగాహన పెంచుకుని నిర్ణయం తీసుకోవాలి.దాతల కుటుంబాలకు ప్రస్తుతం రూ.10 వేలను అంత్యక్రియల కింద ఆర్థిక సహాయాన్ని అంద చేస్తున్నానీఅదననీగా సదరు కుటుంబాల త్యాగాన్ని ఎలా గుర్తించాలన్న దానిపై పరిశీల చేస్తున్నానీ" అని మంత్రి చెప్పారు. అవయవాల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పలుకుబడి లేదా దళారీలకు అవకాశం లేకుండా జీవన్‌దాన్ కేంద్రీకృత డిజిటల్ విధానాన్ని అమలు చేస్తోంది. రోగి నమోదు చేసిన తేదీ, వ్యాధి తీవ్రత, కణజాల సరిపోలిక వంటి ప్రమాణాల ఆధారంగానే అవయవాలను కేటాయిస్తున్నానీ" అని చీఫ్ ట్రాన్సప్లాంటేషన్ ఆఫీసర్ డాక్టర్ మన్మధరావు చెప్పారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం.. భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి తో కలసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదిక పై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన లను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారి జరిగే వేడుక కాదు ఇది అని.. యుగానికి ఒకసారి జరిగే పండగ అని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవకాశాల నిధి.. భోగాపురం విమానాశ్రయం.. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్ గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థ తో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్ లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రి గా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని.. వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

# నవ్యాంధ్రుల ప్రయాణంలో ఇదో కీలక ఘట్టం

**విజయనగరం,మన జనప్రగతి ఆగస్టు 01:**నవ్యాంధ్ర ప్రయాణంలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కీలక మైలురాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అభివర్ణించారు. ఈ విమానాశ్రాయం ప్రారంభం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రను సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇదని పేర్కొన్నారు.శనివారం భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసవర్మ మాట్లాడారు. ఏపీ అభివృద్ధిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకున్నారని శ్రీనివాసవర్మ ప్రశంసించారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని ఉద్ఘాటించారు. ఉత్తరాంధ్ర ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేయొచ్చని తెలిపారు. మోదీ వచ్చాక విమానాశ్రయాల సంఖ్య 160కి పైగా పెరిగిందని వివరించారు. సామాన్యుడు కూడా విమాన ప్రయాణం చేయాలనేది ప్రధాని సంకల్పమని చెప్పుకొచ్చారు. విమాన ప్రయాణం అంటే గతంలో డబ్బు ఉన్న వాళ్లకే సాధ్యమయ్యేదని అన్నారు. ఉడాన్ పథకంతో దేశ విమానయాన రూపురేఖలు మారాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు.

# దేశాన్ని వికసిత్ భారత్‌గా నడిపిస్తున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న నేత మోదీ అని కొనియాడారు. తనను దూషించినవారిని కూడా క్షమించే గుణం మోదీది అని చెప్పుకొచ్చారు. తెలుగుజాతి ఎవరికీ తలవంచదని అల్లూరి గర్జించారని డిప్యూటీ సీఎం అన్నారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఏపీ మారుతోందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ సరికొత్త అధ్యాయమని వెల్లడించారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధాని మోదీకి తెలుసన్నారు. రైల్వే జోన్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధానికి తెలుసు. అందుకే.. రైల్వే జోన్ ఇచ్చి ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారు. కష్టపడి పనిచేస్తున్న ప్రధానికి చాలా అవమానాలు ఎదురయ్యాయి. దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే ఎంత కష్టమో ఆలోచించాలి. దిల్లీ జంతర్‌మంతర్‌లో ప్రధానిని విమర్శిస్తుంటే చాలా బాధపడ్డా. ఎన్ని బాధలు పడ్డా.. వెనక్కి లాగుతున్నా.. మోదీ ఎక్కడా భయపడలేదు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు తగలడం సహజం. తనను దూషించే వారిని కూడా క్షమించే గుణం మోదీది. సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న ప్రధానికి మనం ఏం ఇవ్వగలం. దేశానికి ఇలాంటి ప్రధాని రావడం మనందరి అదృష్టం‘ అని పవన్ అన్నారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు.

# ఎర్రబస్సు కాదు..ఎయిర్ బస్సులు వాలుతాయ్

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ... యువతకు ఉద్యోగావకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ సింహద్వారమని చెప్పుకొచ్చారు. ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం మారనుందని తెలిపారు. ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సు తిరిగే ప్రాంతమైంది' అని తెలిపారు. ఉత్తరాంధ్రలో ప్రతి ఇంటి పండుగ ఇది అని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోందని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధాని మోదీది అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మోదీ. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విజన్ 2047, ప్రధాని మోదీ సారథ్యంలో వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం అని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెక్కలిచ్చారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి నడిచిన ప్రాంతం.. ఉత్తరాంధ్ర. ఈ విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం కాబోతోంది. ఏపీ అభివృద్ధికి మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారు. నమో సహకారంతోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సహజవనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతం నుంచి వలసలు తగ్గుతాయి. ఎర్రబస్సు రాదన్నచోట ఎయిర్‌పోర్టు వచ్చింది.. మన ప్రధాని మోదీ వచ్చారు. శరవేగంగా విమానాశ్రయం నిర్మించిన జీఎంఆర్‌కు అభినందనలు‘ అని లోకేశ్ తెలిపారు.

# స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

**సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే**

**చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి**

**జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య**

**దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత**

**ముంబై,మన జనప్రగతి ఆగస్టు 01:** ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్?కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
02- 08 - 2026

# లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**● జిల్లాలో 2,33,902 మందికి రూ.102.90 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 01:-** లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, ఆగస్టు మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 33 వేల 902 మంది లబ్దిదారులకు రూ.102.90 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని బుధవార పేటలో నాగ వీరమ్మ, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి లకు వితంతువు పెన్షన్, వరలక్ష్మి , మద్దమ్మ లకు వృద్ధాప్య పెన్షన్, మధు కు వైకల్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, పెన్షన్ ఇచ్చేటపుడు డబ్బులు అడుగుతున్నారా, పంపిణీ చేసే అధికారుల ప్రవర్తన ఎలా ఉంది అని కలెక్టర్ ఆరా తీశారు. పెన్షన్ లను లబ్ధిదారులకు అందచేయడంలో తొలిరోజే 100 శాతం పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటీ, అరా మిగిలిపోతే రెండో రోజు కల్లా పూర్తిస్థాయిలో పింఛన్ల పంపిణీ పూర్తి కావాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడి ని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




**కర్నూలు,మన జనప్రగతి ఆగస్టు 01:-** ఆగస్టు 5 నుంచి 16 వరకు నిర్వహించే టెట్ పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:00 వరకు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8:30, మధ్యాహ్నం 1:30 గంటలలోపు కేంద్రాలకు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు పరీక్షా హాలులోకి అనుమతించబోమని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 5 కేంద్రాలు, హైదరాబాద్‌లోని 2 కేంద్రాల్లో మొత్తం 31,773 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం కర్నూలు, ఆదోని ప్రాంతాల్లో ప్రత్యేక "టెట్ పరీక్ష స్పెషల్" ఆర్టీసీ బస్సులు నడపాలని ఆదేశించారు.

## సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలకు స్కౌటింగ్: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 01:-** సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలకు స్కౌటింగ్ ఉద్యమం వేదిక అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించే గొప్ప వేదిక అని కలెక్టర్ పేర్కొన్నారు. స్కౌటింగ్ ఉద్యమ విశిష్టత, విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపుదలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. 1907లో లార్డ్ బాడెన్ పోవెల్ ఇంగ్లాండ్‌లోని బ్రౌన్‌సీ ఐలాండ్‌లో స్కౌటింగ్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ స్కార్ఫ్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవలో స్కౌట్స్, గైడ్స్ ఎల్లప్పుడూ ముందుండి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రదానం చేసే రాజ్య పురస్కార్ (గవర్నర్ అవార్డు) సర్టిఫికేట్ పొందిన విద్యార్థులకు ఎంసెట్ తో పాటు ఉన్నత విద్యా ప్రవేశాల్లో 0.5 శాతం రిజర్వేషన్ కల్పించబడుతుందన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు




**తిరుపతి, మన జనప్రగతి, ఆగస్టు 01:-** ఈ నెల 2న నిర్వహించనున్న యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ పరీక్ష -2026 పరీక్షకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,093 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:00 నుంచి 4:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్‌సెట్లు తదితర వస్తువులు అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ అబ్జర్వర్ ఎన్. వసంత, స్టేట్ అబ్జర్వర్ బి. ఆనంద్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోధన పరిశోధనా పరిపాలనలో ప్రగతి చూపాలి

**నూతన బాధ్యులకు వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ దిశానిర్దేశం**

**కడప,మన జనప్రగతి ఆగస్టు 01:-** విశ్వవిద్యాలయంలో పరిపాలన వేగం పెంచే దృష్ట్యా పలువురు ప్రొఫెసర్లకు నూతన బాధ్యతలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ కట్టబెట్టారు. శనివారం ఉదయం ఉపకులపతి తన ఛాంబర్ లో నూతన బాధ్యతా నియామక పత్రాలను వారికి అందజేశారు. టీచింగ్, రీసెర్చ్ లో మీ సామర్థ్యాలను ప్రూవ్ చేసుకున్నారని ఇక పరిపాలనలోనూ ఇదే పంథా కొనసాగించాలన్నారు. అయితే మొదటి ప్రాధాన్యత బోధన, పరిశోధనలదేనని స్పష్టం చేశారు. గతంలో పలు పోస్టుల్లో ఉండి సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించి రిలీవ్ అవుతున్న వారిని వి.సి ప్రశంసించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎవరిశాఖలో వారు పోటీ పడి పనిచేయాన్నారు. యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ (సి.ఇ)గా ఎర్త్ సైన్స్ ప్రొఫెసర్ టి లక్ష్మీ ప్రసాద్ ను నియమించారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారులుగా ప్రొఫెసర్లు జి కాత్యాయని, ఏ అమృత ప్రసాద్, ఎస్ సునీత, ఎం రాఘవేందర్,



ఎన్. గణేష్ నాయక్ ను నియమించారు. ఇదివరకు ఈ స్థానాల్లో ఉన్నవారు రిలీవయ్యారు. ఎడ్యుకేషన్ డీన్ గా ఆచార్య ఏ రామసుబ్బారెడ్డి (ఫిజికల్ ఎడ్యుకేషన్) ను నియమించారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన ఆచార్య రమాదేవి గతం మాసం చివరలో పదవీ విరమణ పొందారు. కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా జంతు శాస్త్ర శాఖ ప్రొఫెసర్ ఎన్ వెంకట్రామిరెడ్డి నియమించారు. ఈ స్థానంలో పనిచేసిన ఆచార్య రఘుబాబు రిలీవ్ అయ్యారు. ఇంటర్నల్ క్వాలిటీ అస్సూరెన్స్ సెల్ (ఐ క్యు ఏసి) సంచాలకులుగా ఆచార్య వి సునీత (జియాలజీ)ను నియమించారు. డిప్యూటీ డైరెక్టర్గా ప్రో దాక్షాయని, సభ్యులుగా తవి లాజర్, పి వసుగోవర్ధన్ రెడ్డి, ఎం రాఘవేందర్, ఎం మమతా కుమారి ని తీసుకున్నారు. ఈ స్థానాల్లో ఇదివరకు పనిచేసిన వారు రిలీవ్ అయ్యారు. విశ్వవిద్యాలయ పరీక్షల చీఫ్ సూపరింటిండెంట్ గా ప్రొఫెసర్ రెడ్డయ్య (ఎంసీఏ)ను నియమించారు. ఈ స్థానంలో పనిచేసిన ప్రొఫెసర్ కాత్యాయని తన బాధ్యతల నుంచి విరమించారు. ప్రవేశాల సంచాలకులు (డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ )గా ఆచార్య వి రామకృష్ణ (బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ )ను నియమించారు. అసోసియేట్ డైరెక్టర్లుగా బి రమేష్, ఎం శ్రీధర్ రెడ్డి, కే మృత్యుంజయరావు, ఎం గణేష్ నాయక్ ను నియమించారు. గతంలో ఈ స్థానాల్లో పనిచేసిన వారంతా రిలీవ్ అయ్యారు. ఫైనాన్స్ ఆఫీసర్ గా ప్రొఫెసర్ ఎం. సుభోష్ చంద్ర ను నియమించారు. ఈ స్థానంలో పనిచేసిన పి శ్రీనివాసరావు గత మాసంలో రిటైర్ అయ్యారు. అలానే మై భారత్ నోడల్ ఆఫీసర్ గా తెలుగు శాఖ ఆచార్యులు గొల్ల పార్వతీని నియమించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ గంజి పార్వతి ని నియమించారు. ఈ స్థానంలో పనిచేసిన ప్రొఫెసర్ గొల్ల పార్వతి రిలీవ్ అయ్యారు.

# రక్తదానంతోనే ప్రాణదానం

**యువత సామాజిక బాధ్యతగా రక్తదానాన్ని అలవరచుకోవాలి**

**జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముదివేటి చంద్రశేఖర్ రెడ్డి**

**లింగాల మన జనప్రగతి ఆగస్టు 01:-** లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం 17వ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విశేష స్పందనతో విజయవంతమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పులివెందుల జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "రక్తదానం అంటే ప్రాణదానం. యువత సామాజిక బాధ్యతగా రక్తదానాన్ని అలవరచుకుని అవసరమైన సమయంలో ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. శిబిరంలో సుమారు 150 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కడప కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం హర్షణీయమని కొనియాడారు. సమాజ సేవ పట్ల విద్యార్థుల్లో పెరుగుతున్న చైతన్యానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో కోర్ట్ సిబ్బంది,జేఎన్‌టీయూ, సీఎఫ్ఎస్‌టీ, చైతన్య డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి సేవాభావాన్ని పలువురు వక్తలు అభినందించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శాంతిలాల్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు అమూల్యమైన సహాయం అందుతుందని తెలిపారు. లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరామి రెడ్డి, టీడీపీ నాయకులు భరత్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, రాజారెడ్డి,






డాక్టర్ నిర్మలా ప్రభావతి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ వసుంధరమ్మ, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అవోపా సభ్యులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. వృద్ధాశ్రమం 17వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతలో మానవతా విలువలను మరింత బలోపేతం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# తల్లిపాలు బిడ్డకు అమృత సంజీవని

**● జన్మించిన గంటలోపే ముర్రుపాలు తప్పనిసరి ● ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలి: ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.హసీనా**

**వేముల మన జనప్రగతి ఆగస్టు 01:-** తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని, బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అమృత సంజీవని వంటివని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.హసీనా పేర్కొన్నారు. ఆగస్టు నెలలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వేముల మూడవ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.హసీనా మాట్లాడుతూ...బిడ్డ జన్మించిన వెంటనే లేదా గంటలోపు ముర్రుపాలు తప్పనిసరిగా తాపించాలని సూచించారు. ముర్రుపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక గుణాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ సమయంలో నీరు, ఇతర ద్రవాలు లేదా ఘనపదార్థాలు ఇవ్వకూడదని వివరించారు. తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడటంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని పేర్కొన్నారు. తల్లులు సమతుల ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బిడ్డకు నిర్ణీత సమయాల్లో తల్లిపాలు అందించాలని సూచించారు. హెల్త్ సూపర్వైజర్ జి.విజయలక్ష్మి మాట్లాడుతూ..ఉద్యోగాలకు వెళ్లే తల్లులు తల్లిపాలను పిండి పరిశుభ్రమైన పాత్రలో నిల్వ చేసి ఫ్రిజ్‌లో ఉంచి 24 గంటలలోపు బిడ్డకు తాపించవచ్చని తెలిపారు. తల్లిపాలను నిల్వ చేసే సమయంలో పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు,బాలింతలు,ఇతర తల్లులు,అంగన్వాడీ కార్యకర్త వి. లక్ష్మీకళ పాల్గొన్నారు.

# ప్రభుత్వమే సీబీఐ విచారణకు ముందుకు రావాలి: రాచమల్లు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలంటే ప్రభుత్వం స్వయంగా సీబీఐ విచారణకు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తన ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణల విషయంలో సీబీఐ విచారణకు వెనుకాడలేదని గుర్తు చేసిన ఆయన, అదే తరహా పారదర్శకతను ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రదర్శించాలని కోరారు. మంత్రి నారా లోకేష్‌పై వస్తున్న ఆరోపణలతో పాటు ఇసుక, మద్యం, భూ వ్యవహారాలు, మెగా డీఎస్సీ నియామకాలపై వినిపిస్తున్న ఆరోపణలన్నింటినీ స్వతంత్ర దర్యాప్తు పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం వ్యవహారంపై నిరసనలు తెలిపిన విద్యార్థులపై నమోదైన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశ్నాపత్రం లీక్ కాకపోయి ఉంటే విద్యార్థులు ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి వచ్చేది కాదని, మహిళా విద్యార్థులపై కఠినంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. మెగా డీఎస్సీ నియామకాల్లో ప్రశ్నాపత్రాల నిర్వహణ, కంప్యూటర్ డేటా అప్‌లోడింగ్ వంటి కీలక ప్రక్రియల్లో అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని వినియోగించడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించిన రాచమల్లు, ఈ వ్యవహారంపై నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న మీడియా సంస్థలు, పత్రికలు, సంపాదకులపై కేసులు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్య అని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. యువత హక్కుల కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## ఆగస్టు 10 వరకు ఐటీఐ ప్రవేశాలకు గడువు పొడిగింపు




**లింగాల మన జనప్రగతి ఆగస్టు 01:-** మండల కేంద్రమైన లింగాలలో వున్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)202627 విద్యా సంవత్సరానికి రెండో విడత ప్రవేశాల దరఖాస్తుల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వాసుబాబు శనివారం తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు iti.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అనంతరం తప్పనిసరిగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో లింగాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థుల పేర్లు మెరిట్ జాబితాలో నమోదు కావని స్పష్టం చేశారు.ప్రస్తుతం రెండు సంవత్సరాల కోర్సులైన ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ (ఎలక్ట్రికల్), సివిల్ ట్రేడ్లలో, అలాగే ఒక సంవత్సరం కోర్సులైన డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కాపా )ట్రేడ్లలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శిక్షణ సమయంలో ఇంప్లాంట్ ట్రైనింగ్ ద్వారా వివిధ కంపెనీల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించడంతో పాటు, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు 100 శాతం ప్లేస్‌మెంట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.మరిన్ని వివరాలకు 9948608397, 9100843624, 9703853847 నంబర్లను సంప్రదించాలని ఐటీఐ ప్రిన్సిపాల్ వాసుబాబు కోరారు.


## 15 వరకు వాతావరణ పంటలభీమా పొడిగింపు

### - మండల వ్యవసాయ అధికారి అంగోత్ రమేష్



**లింగాల మన జనప్రగతి ఆగస్టు 01:-** లింగాల మండల పరిధిలోని రైతులకు వాతావరణ బీమా పథకాన్ని ఈనెల15 తేదీ వరకు పొడిగింపు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.రైతులు సాగు చేసిన అరటి, బత్తాయి(చీనీ), పత్తి, వేరుసెనగ పంటలకు వాతావరణ బీమా నమోదుకు ఆగస్టు 15 తేదీ వరకు పొడిగించినట్లు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ కోరారు.పంటల బీమా నమోదు వివరాలను క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదుతో ధ్రువీకరిస్తారని తెలిపారు. బీమా నమోదు కోసం ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ (రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య) తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఫార్మర్ ఐడీ లేని రైతులు ఆందోళన చెందకుండా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం లో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ఆధార్, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్‌బుక్, పంట ధృవీకరణ పత్రం వివరాలతో సమీపంలోని సీఎస్‌సీ కేంద్రాల్లో బీమా నమోదు చేసుకోవాలని, గడువు ముగిసేలోపు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పోస్టల్ విడుదల




**కడప మన జనప్రగతి ఆగస్టు 01:-**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు(ఆగస్ట్ 1-7) సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే కరదీపికలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని, మొదటి ఆరు నెలలపాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పౌష్టికాహారాన్ని ప్రారంభించి, రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదని పేర్కొన్నారు మరియు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రవిబాబు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మహమ్మద్ తహా, డాక్టర్ హీరేంద్ర సింగ్, డెమో భారతి, సిహెచ్ఓ మునిరెడ్డి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద రూ.30 లక్షల చెక్కుల పంపిణీ




**కర్నూలు, మన జనప్రగతి, ఆగస్టు 01:-** కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు లబ్ధిదారులకు ప్రధానమంత్రి కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద మొత్తం రూ.30 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం అందజేశారు.వంశీ, ఇందుప్రియ (కవలలు)లకు రూ.20 లక్షలు, దినేష్‌కు రూ.10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయాన్ని ఉన్నత విద్య, భవిష్యత్ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా ఎదగాలని సూచించారు.అనంతరం కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారితో ఆత్మీయంగా మాట్లాడారు. ఇటీవల వివాహం చేసుకున్న ఇందుప్రియను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రెండేళ్లలోపు చిన్నారులకు అదనంగా చక్కెర ఇవ్వకూడదనే అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూలాపేట డీఎస్ఆర్ హైస్కూల్‌లో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం



**నెల్లూరు మన జనప్రగతి ఆగస్టు 01:-** మూలాపేటలోని 39వ డివిజన్ డీఎస్ఆర్ హైస్కూల్‌లో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో శనివారం నారాయణ నేత్ర జ్యోతి, నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అన్నంగి ప్రసాద్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. తొలిరోజే సుమారు 200 మంది విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహించారు.డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ మాట్లాడుతూ మంత్రి నారాయణ చేపడుతున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అన్నంగి ప్రసాద్ మాట్లాడుతూ కళ్లద్దాలు అవసరమైన విద్యార్థులకు త్వరలోనే అదే పాఠశాలలో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణప్రియ, డెంటల్ ప్రొఫెసర్ రాహుల్, ఏఓ సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లు రమణారెడ్డిఎల్లమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు




**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 01 :-** మండలంలోని మాచుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కీర్తిశేషులు మల్లు రమణారెడ్డి, మల్లు ఎల్లమ్మ దంపతుల 18వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడప పాత రిమ్స్ వైద్యశాలలోని మానసిక పునర్వాస కేంద్రంలో సుమారు 150 మంది మానసిక వికలాంగులు, వృద్ధులకు అల్పాహారం అందించడంతో పాటు వంట సామగ్రిని పంపిణీ చేసినట్లు టీడీపీ నాయకుడు మల్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మాచుపల్లిలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామాభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మల్లు పెద్ద వెంకటసుబ్బారెడ్డి, గజ్జల పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లు విజయశేఖర్ రెడ్డి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- పరిశుభ్రత లోపించిన పలు హోటళ్లకు నోటీసులు
- ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి



**ప్రొద్దుటూరు,మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రొద్దుటూరు పట్టణంలోని పలు హోటళ్లలో శనివారం అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటళ్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, నిల్వ విధానాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఇటీవల పట్టణంలోని ఓ హోటల్‌లో చట్నీలో బల్లి కనిపించిన ఘటనను లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ సభ్యులు ఫుడ్ సేఫ్టీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, సంబంధిత హోటల్‌పై జరిమానా విధించి సీజ్ చేసిన విషయం తెలిసిందే.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పట్టణంలోని అన్ని హోటళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కోరుతూ లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఫుడ్ సేఫ్టీ అధికారులకు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలను పాటించని పలు హోటళ్లకు నోటీసులు జారీ చేసిన అధికారులు, పరిశుభ్రత పాటించడం, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి హోటల్ యాజమాన్యం బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ జె. శ్రీనివాసులు, రాయలసీమ జనరల్ సెక్రటరీ పి. వెంకట్ యాదవ్, కడప జిల్లా జనరల్ సెక్రటరీ పి. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఎం. వెంకట నరసింహ కుమార్, మహేష్ బాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి మన జనప్రగతి ఆగస్టు 02:-** సంక్షేమంలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదలకు అత్యధిక పెన్షన్ ఇస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు లోకేష్ లకే దక్కుతుందని కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. 42వ డివిజన్ పరిధిలోని సూరయ్యకట్ట లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛను ఎవరు అందిస్తున్నారని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడగగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంపై పది లక్షల కోట్లు అప్పు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి వెళ్ళినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ అమలు చేసి ఇచ్చిన మాటను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటున్నదని ఆయన చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిడిపి ఇంచార్జ్ జెబి శ్రీనివాస్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్ లో 18వేల రెండు వందల మందికి 8 కోట్లా 9 లక్షలా 27 వేలు ప్రతి నెలా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు.

## మాధవరం1 పరిధిలో పెన్షన్ల పంపిణీ

### - లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమం చేరుతోంది: డాక్టర్ వీరభద్రుడు



**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 01:-** మండలంలోని మాధవరం1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం, మహబూబ్‌నగర్, ఎస్‌కేఆర్ నగర్, ఆలీనగర్, వెంకటేశ్వరపురం గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఖజానాపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అవ్వలు, తాతలు, వికలాంగులు, వితంతువులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్లు అందజేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని రాజకీయ ప్రత్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, నాన్సీ, మండల ముస్లిం మైనారిటీ మహిళా అధ్యక్షురాలు కమల్ బీ, మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, బషీర్ బాషా, ఎస్సీ సెల్ నాయకుడు సుబ్బరామయ్య, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మురళి, టీడీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన జనప్రగతి వార్త కథనానికి స్పందన

- జ్యోతి గ్రామంలో అపరిశుభ్రత
- భక్తులు, గ్రామస్తుల ఆందోళనత్రాగునీటి ట్యాంక్ వద్ద మురుగునీరు
- జ్యోతి గ్రామంలో అపరిశుభ్రత తొలగింపు




**సిద్ధవటం, మన జనప్రగతి ఆగస్టు 01:-**జ్యోతి గ్రామంలో అపరిశుభ్రత భక్తులు, గ్రామస్తుల ఆందోళనత్రాగునీటి ట్యాంక్ వద్ద మురుగునీరు అనే వార్త మన జన ప్రగతి తెలుగు దినపత్రికలో శనివారం ప్రచురితమైంది దీనికి స్పందించిన అధికారులు మండలంలోని శ్రీశైల దక్షిణ ముఖద్వారం జ్యోతి గ్రామంలో పారిశుధ్య చర్యలను చేపట్టి అపరిశుభ్రతను పూర్తిగా తొలగించినట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి ఓబులేసు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మంచినీటి ట్యాంకు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను హరిత రాయబారుల సహకారంతో తొలగించి, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పిచికారీ నిర్వహించినట్లు చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



**కడప మన జనప్రగతి ఆగస్టు 01:-**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ జిల్లా ట్రైనింగ్ సెంటర్‌లో “న్యాయ సేవలు“పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి-కం-సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన న్యాయ సేవా సంస్థల చట్టం1987 ప్రకారం ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన, లోక్ అదాలత్‌ల ద్వారా త్వరిత పరిష్కారాలు, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, నిరుపేదలు తదితర అర్హులకు అందించే సేవల గురించి వివరించారు.అలాగే పారా లీగల్ వాలంటీర్ల విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్, మధ్యవర్తిత్వం, జాతీయ లోక్ అదాలత్, శాశ్వత లోక్ అదాలత్, నల్సా పథకాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ 15100, చైల్డ్‌లైన్ 1098, దివ్యాంగజన్ హెల్ప్‌లైన్ 14456 గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, ట్రైనీ కానిస్టేబుళ్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
02- 08 - 2026

# రూ.804 కోట్లతో కడప నగర సమగ్ర అభివృద్ధి

**● తాగునీటి నుంచి సీవరేజ్ వరకు కీలక పనులకు ఆమోదం**




**కడప టౌన్ మన జనప్రగతి ఆగస్టు 01:–** కడప నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు రూ.804.62 కోట్ల విలువైన పనులకు నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదం లభించినట్లు జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. చెరుకూరి శ్రీధర్ తెలిపారు.శనివారం జరిగిన సమావేశంలో అమృత్–2.0 పథకం కింద తాగునీటి సరఫరా, సీవరేజ్ వ్యవస్థ అభివృద్ధి, పుట్లంపల్లి, దేవుని కడప చెరువుల పునరుద్ధరణ, సీసీ రహదారులు, డ్రైనేజీ, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర పనులకు ఆమోదం తెలిపారు.నగర పరిశుభ్రత కోసం పనిచేస్తున్న 439 మంది పారిశుధ్య కార్మికుల రోజువారీ వేతనాన్ని రూ.400 నుంచి రూ.500కు పెంచాలని సమావేశంలో నిర్ణయించారు.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవన అనుమతుల్లో పారదర్శకత పాటించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పన్నుల వసూళ్లను వేగవంతం చేసి నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయాలని సూచించారు.పారిశుధ్యం, పచ్చదనం, తాగునీటి సరఫరా, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కడపను లి"స్వచ్ఛ స్వర్ణ నగరం"లిగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డా. పి. భవాని ప్రసాద్, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్.ఈ. చెన్నకేశవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరులో బాలల అక్రమ రవాణా నిరోధక జాతీయ ప్రచారం ప్రారంభం




**చిత్తూరు, మన జనప్రగతి, ఆగస్టు 01:–** ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు జిల్లాలో రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ (రియల్) స్వచ్ఛంద సంస్థ బాలల అక్రమ రవాణా నిరోధక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జీ=జ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా చేపట్టారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎస్. రామారావు మాట్లాడుతూ, ప్రమాదంలో ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, పిల్లలు పాఠశాలల్లోనే కొనసాగేందుకు చర్యలు తీసుకోవడం, అక్రమ రవాణాదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టడం ఈ ప్రచారం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సహకారంతో రక్షించబడిన చిన్నారులకు పునరావాసం, చట్టపరమైన సహాయం అందించడంతో పాటు బాలల అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# వేంపల్లెను ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు సహకరించండి

**3న గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు**

**టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 01:–** వేంపల్లి మేజర్ పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహాకారం అవసరమని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు కాల్వల్లో పెరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని, దీంతో దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని క్రమేణ తగ్గించేందుకు గ్రామ పంచాయతీకి సహకారం అందించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భవిష్యత్తులో ప్రాణాపాయం, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్లాస్టిక్ కవర్లు తిని వేంపల్లిలో ఎన్నో ఆవులు మృతి చెందాయన్నారు. వేంపల్లిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ఈనెల 3న గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్ధాలపై అవగాహన పెంచుకొని ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్ ఇనాయతుల్లా,టీడీపీ యూనిట్ సభ్యుడు.జబిబుల్లా, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ బాష, మడకశ్రీను, తక్కెల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం: ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప మన జనప్రగతి ఆగస్టు 01:–** కడప నగరంలోని 5వ డివిజన్ అశోక్ నగర్ మెయిన్ రోడ్డులో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మరియుఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. శనివారం ఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికీ గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మన్సూర్ అలీ ఖాన్. బుర్రి రెడ్డయ్య యాదవ్. బోనం సిలాస్, బండి ప్రసాద్, కొమ్మలపాటి సురేష్, లక్ష్మీనారాయణ, మనోజ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి. ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలాలో గల్లంతు అయిన వ్యక్తి కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం

**● 5 రోజులు అయిన ఆచూకీ తెలియని వృద్ధుడి జాడ ● పై అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ● బాధిత కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలి ● శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్**



**శేరిలింగంపల్లి మన జనప్రగతి ఆగస్టు 01:–** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతు అయిన బాలయ్య పేద కుటుంభ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగినది.నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయిన తెలియలేదు.పై అధికారుల పర్యవేక్షణ లోపం. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుంది.వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంభంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ జి రాజలక్ష్మి



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు, 01:–** ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ( డి ఆర్ డి ఏ ) ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జి. రాజ్యలక్ష్మి శనివారం ఉదయం చెన్నూరు గ్రామ పంచాయతీలో పర్యటించి, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సంక్షేమం గురించి ఆరా తీసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు చెన్నూరు గ్రామపంచాయతీ అధికారి జగదీశ్వర్ సచివాలయ ఉద్యోగులు చెన్నూరు గ్రామ పంచాయతీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పంపిణీని పరిశీలించి, పలువురు వృద్ధులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేశారు.అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, సమయపాలనతో మరియు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఎంపీడీఓ సూచనలు చేశారు.పెన్షన్ అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు మరియు ఇతర లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు., గ్రామ సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు పతకాలు

**- గురు, శిష్యులకు అభినంధనల వెల్లువ.**




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 01:–** జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో వేంపల్లి వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రాచవీటీ తేజేంద్ర, కళాశాల విద్యార్థి ఏ. హరిప్రసాద్ లు సత్తా చాటి బంగారు పతకాలు సాధించారు. కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న హరిప్రసాద్, పిడి తేజంద్రలు కలిసి ఇండియా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ విభాగం వారు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం జమ్ము తావి లో ఐడీపీస్ ఇండోర్ లో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో సీనియర్ మెన్స్ డబుల్స్ విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి కళాశాలకు, రాష్ట్రానికి కీర్తి తీసుకొచ్చారని బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మురళి, కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కే.ఉషశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర , మరియు బోధక సిబ్బంది డాక్టర్ సతీష్, హాజియాబేగం, హరిత, రాజారెడ్డి, జనార్ధన్, బోధక బృందం మరియు బోధనేతర సిబ్బంది గురు శిష్యులను అభినందించారు. వారి కృషి, క్రమశిక్షణ కళాశాల విద్యార్థులకు ఆదర్శమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్, సిబ్బంది ఆకాంక్షించారు.

# ఘనంగా పౌర్ణిమ జన్మదిన వేడుకలు

**● శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్**




**కూకట్ పల్లి మన జనప్రగతి ఆగస్టు 01:–** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పౌర్ణిమ ,బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు అందజేసి అభినందించారు. లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి: సీపీఐ డిమాండ్



**పత్తికొండ, మన జనప్రగతి, ఆగస్టు 01:–** వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కర్నూలు జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తుగ్గలి మండలంలోని ఎండిపోయిన పంటలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించాలని, పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని కోరారు. అలాగే పంట నష్టానికి ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 3న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ప్రకటించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, సీపీఐ జిల్లా నాయకుడు రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యుడు రోల్లపాడు వెంకటేశు, నాయకులు హనుమేశు, రాజు, బంగారు రాముడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి: ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా

**అన్నమయ్య జిల్లా మన జనప్రగతి ఆగస్టు 01:**రాయచోటి ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా సుండుపల్లి రోడ్డులో హెల్మెట్ వినియోగం, మైనర్ డ్రైవింగ్, ఇన్సూరెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యజమానులపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్, అవసరమైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# కడప డిప్యూటీ మేయర్ తండ్రి వెంకట సుబ్బారెడ్డి మృతి

**● నివాళులర్పించిన ఎంపీ అవినాష్ రెడ్డి**





**కడప మన జనప్రగతి ఆగస్టు 01:–** కడప నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముంతా నిత్యానంద రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి అకాల మరణం పట్ల ఎంపీ అవినాష్ రెడ్డి పలువురు వైఎస్సార్సిపి నాయకులు,ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వెంకట సుబ్బారెడ్డి భౌతికకాయానికి కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధ,కడప మాజీ మేయర్ కె.సురేష్ బాబు,మాజీ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు నిత్యానంద రెడ్డిని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వెంకట సుబ్బారెడ్డి మృతి వారి కుటుంబానికే కాక ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కష్ట సమయంలో నిత్యానంద రెడ్డి కుటుంబానికి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కడప నగర కార్పొరేటర్లు,స్థానిక నాయకులు,వైఎస్సార్సిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
02- 08 - 2026

# రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోంది: సుగవాసి ప్రసాద్ బాబు



**సుండుపల్లి,మన జనప్రగతి ఆగస్టు 01:-** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ముడుంపాడు, కందులవారిపల్లి, శివరామపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, మాజీ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు కంచన రెడ్డయ్య, సుగవాసి యువసేన అధ్యక్షులు కంచన రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో మంగళహారతులతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. అనంతరం నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలను పంపిణీ చేశారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తమైందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వం పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తోందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవా దృక్పథం కూటమి ప్రభుత్వానికి మరింత బలాన్ని చేకూరుస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని చేరవేస్తోందన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో పారదర్శక పాలన, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక వసతుల అభివృద్ధిలో విశేష పురోగతి సాధించిందని తెలిపారు. ఇదే నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి మరింత మద్దతు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, గుట్టబాబు, మంత్రి శివారెడ్డి, రాజు, రెడ్డి రాణి, రామ శ్రీనివాసులు, రామచంద్ర, సుధీర్ నాయుడు, రామకృష్ణ రాజు, ఆనంద్ నాయక్, జయరాం, శంకర్, సుబ్బరామ, చిన్న సిద్ధు, దొరస్వామి నాయుడు, శ్రీను, గుణశేఖర్, చిల్లా నాగేశ్వర్, బారేషా, వెంకటపతి, ఖాదర్ భాషా, నాగేంద్ర తదితర మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్



**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 01:-** మద్దికేర మండలం పెరవలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏపీ ఎస్పీ డీసీఎల్ఆధ్వర్యంలో రూ.2.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ నూతన ఉపకేంద్రం ద్వారా పెరవలి, బసినేపల్లి, రామాపురం, రామాపురం కొట్టాల, మదనతపురం గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందనుంది. దీంతో తక్కువ వోల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్యలు తగ్గి, ముఖ్యంగా వ్యవసాయ మోటార్లకు నిరంతరాయంగా విద్యుత్ అందడంతో రైతులు సకాలంలో సాగునీరు అందించి పంటలను మెరుగ్గా సాగు చేసుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. 5 ఎంవిఏం సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ 33/11 కేవీ ఉపకేంద్రం భవిష్యత్తు విద్యుత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నిర్మించబడిందని, ఈ ప్రాంత ప్రజలకు మరియు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. "రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్న ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను ప్రతి గ్రామానికి అందిస్తూ పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముర్రుపాలే..శిశువుకు తొలి టీకా..!

- పుట్టిన గంటలోపే తప్పనిసరిగా తాపాలి
- ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం
- బాలింతలకు ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.హసీనా సూచనలు



**వేముల మన జనప్రగతి ఆగస్టు 01:-** ముర్రుపాలే శిశువుకు తొలి సహజ రక్షణ కవచమని, బిడ్డ జన్మించిన గంటలోపే తప్పనిసరిగా తాపించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.హసీనా సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అమృత సంజీవనిలా పనిచేస్తాయని తెలిపారు. ఆగస్టు నెలలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వేముల మూడవ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.హసీనా మాట్లాడుతూ...బిడ్డ జన్మించిన వెంటనే లేదా గంటలోపే ముర్రుపాలు తాపించాలని సూచించారు. ముర్రుపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక గుణాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ సమయంలో నీరు, ఇతర ద్రవాలు లేదా ఘనాహారం ఇవ్వకూడదని వివరించారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడటంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని పేర్కొన్నారు. తల్లులు సమతుల ఆహారం తీసుకుంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బిడ్డకు అవసరమైనప్పుడల్లా తల్లిపాలు అందించాలని సూచించారు. హెల్త్ సూపర్వైజర్ జి.విజయలక్ష్మి మాట్లాడుతూ..ఉద్యోగాలకు వెళ్లే తల్లులు తల్లిపాలను పరిశుభ్రమైన పాత్రలో పిండి, సురక్షితంగా ఫ్రిజ్‌లో నిల్వ చేసి 24 గంటలలోపు బిడ్డకు తాపించవచ్చని తెలిపారు. తల్లిపాలను నిల్వ చేసే సమయంలో పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులు, అంగన్వాడీ కార్యకర్త వి.లక్ష్మీకళ పాల్గొన్నారు

# వేంపల్లెలో ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు.

- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 01:-** 20 సూత్రాల పథకం, ఆర్టీసీ, జడ్పీ మాజీ ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే స్థానిక అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుక చేపట్టారు. అనంతరం అనాథశ్రీ వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడు నర్రెడ్డి తులసిరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆయా జిల్లాల నుంచి కాంగ్రెస్ నాయకులు పాల్గొని తులసిరెడ్డికీ శాలువ కప్పి, పూలమాలలు, పూలబొకే లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి, కమలాపురం ఇంచార్జ్ అశోక్ రెడ్డి, ఏపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లాబకష్, నాయకులు డా.సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, వేమయ్య, రామకృష్ణ, వెంకటేష్, బద్రీనాథ్, రాఘవయ్య, పూల నజీర్, జిలాన్, రెడ్డి సాహెబ్, మహబూబ్ బాషా, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రమణ, నాగరాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఐసిడిఎస్ సిడిపిఓ వి.సునిత



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 01:-** సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి తల్లి పాల విలువ, సంస్కృతిని ప్రోత్సహిద్దామని ఐసిడిఎస్ వేంపల్లె ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునిత పిలుపునిచ్చారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక గరుగువీధి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే మొదటి ముర్రుపాలు ఎంతో వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని, బిడ్డ పుట్టిన గంటలోపే త్రాగించడం ఎంతో అవసరమన్నారు. అలాగే 6 నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే బిడ్డకు పట్టించడం చాల అవసరమని, నీళ్లు, చక్కర నీళు ,, పండ్ల రసాలు, ఆవు లేదా గేద పాలు గంజి ఇతరత్రా ఆహార పదార్థాలు బిడ్డకు తాగించ కూడదని సూచించారు. తల్లిపాలు బిడ్డకు పోషకాలను అందించడమే కాకుండా వ్యాధులు రాకుండా చేస్తాయని, బిడ్డకు సులభంగా జీర్ణం అవుతుందన్నారు. ఈనెల 1 నుంచి 8వ తేది వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృథ్వీ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ ఫక్రుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డా.స్వర్ణలత, సుభద్ర, ఏఎన్ఎం అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్, డైమండ్స్‌లో 'మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో'



**కడప మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రముఖ అంతర్జాతీయ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్, డైమండ్స్ కడప షోరూమ్‌లో 'మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో'ను శనివారం ప్రారంభించింది. కడప నగరానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరై డైమండ్ షో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మెచ్చే నచ్చే అన్ని రకాల ఆభరణాలకు చిరునామా మలబార్ గోల్డ్ షోరూం అని తెలిపారు. ఈ మేలిమి వజ్రాభరణాల ప్రదర్శన, అమ్మకాలు తప్పకుండా మగువలను ఆకట్టుకుంటుందని తెలిపారు. అత్యంత నాణ్యమైన వజ్రాభరణాలను 30 శాతం వరకు రాయితీతో అందిస్తున్నారని తెలిపారు. మలబార్ గోల్డ్ స్టోర్ హెడ్ లెసన్ సత్యన్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో తేలికపాటి, ఆధునిక డిజైన్లతో రూపొందించిన వజ్రాభరణాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని.. ఈ సువర్ణ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షోరూమ్ అసిస్టెంట్ స్టోర్ హెడ్ జితిన్ మాట్లాడుతూ బంగారం, అన్‌కట్, రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 శాతం వరకు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు లభిస్తుందని వెల్లడించారు. ఈ ఆఫర్లు ఆగస్టు 12 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయనితెలిపారు. ఆధునిక డిజైన్లు, నాణ్యతతో కూడిన వజ్రాభరణాలను అందిస్తున్న ఈ ప్రత్యేక ప్రదర్శనను ఆభరణాల ప్రియులు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, షోరూం మేనేజర్ నరేంద్ర, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నైట్ పెట్రోలింగ్: ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు

**కడప మన జనప్రగతి ఆగస్టు 01: –** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరంగా నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ప్రతి రోజు రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా తాళాలు వేసి ఉన్న ఇళ్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతూ, అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచుతున్నారు. అలాగే మొబైల్ చెక్ డివైస్‌ల సహాయంతో వాహనాలు, అనుమానితులను తనిఖీ చేస్తూ నేరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలోని లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బస చేస్తున్న వారి వివరాలను పరిశీలిస్తున్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ఆస్తి, ప్రాణాలకు భద్రత కల్పించేందుకు నైట్ పెట్రోలింగ్ మరింత విస్తృతంగా కొనసాగుతుందని పోలీసు అధికారులు తెలిపారు.

## బీమా గడువు 15 వరకు పొడిగింపు: వ్యవసాయ అధికారి రాజు

**తొండూరు మన జనప్రగతి ఆగస్టు 01:-** మండలంలోని రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు వరి, జొన్న, కంది, మినుము, ఉల్లి, పసుపు పంటల బీమా ప్రీమియం 15వ తేదీ లోపు చెల్లించాలని భీమా గడువు పొడిగించారని మండల వ్యవసాయ అధికారి కె రాజు రైతులకు తెలియజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించారని రైతులు పంటల బీమా ప్రీమియం మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫ్యాక్షన్ ప్రభావిత చిన్నపసుపుల గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**పెదముడియం మన జనప్రగతి ఆగస్టు 01:-** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, పెదముడియం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత చిన్నపసుపుల గ్రామంలో ఫ్యాక్షన్ జోన్ ఎస్.ఐ ద్వారక ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డయల్-112 అత్యవసర సేవలు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, సామాజిక సామరస్యం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి స్థానిక పరిస్థితులు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. అలాగే ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీలు, క్యూఆర్ కోడ్‌లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112కు సమాచారం అందించాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. వ్యక్తిగత విభేదాలు, కక్షలకు దూరంగా ఉంటూ గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## 48 గంటల్లో భారీ చోరీ కేసు ఛేదించిన కడప పోలీసులు



**కడప,మన జనప్రగతి ఆగస్టు 01: –** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, పర్యవేక్షణలో కడప తాలూకా పోలీసులు రూ.75 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల చోరీ కేసును కేవలం 48 గంటల్లో ఛేదించారు. జూలై 30న విజయదుర్గా కాలనీలోని ఓ ఇంట్లో 664 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. సంఘటన స్థలంలో సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు ఫిర్యాదుదారురాలి మనవడు కుప్పం శంకర్నాథ్‌ను నిందితుడిగా గుర్తించారు. సైబర్ ట్రాకింగ్ ద్వారా హైదరాబాద్‌లో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొత్తం బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ ఆస్తి వివాదాల నేపథ్యంలోనే నిందితుడు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసును వేగంగా ఛేదించిన కడప తాలూకా పోలీసులు, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్, డాగ్ స్క్వాడ్ బృందాలను జిల్లా ఎస్పీ అభినందించారు. కుటుంబ వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

**సింహాద్రిపురం మన జనప్రగతి ఆగస్టు 01:-** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం, మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# చీటీలు- వడ్డీల పేరుతో ఘరానా మోసం

- సుమారు రూ.7 కోట్ల మేర అప్పులతో విశ్రాంత ఉపాధ్యాయుడు ఐపీ
- న్యాయం చేయలని డీఎస్పీని ఆశ్రయించిన బాధితులు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 01:** చీటీలు,వడ్డీల పేరుతో పులివెందుల పట్టణానికి చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు సుమారు రూ.7 కోట్ల మేర అప్పులు చేసి ఐపీ దాఖలు చేసినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది,భార్యాభర్తలు కలిసి మోసం చేయడంతోబాధితులు లబోదిబోమంటున్నారు. సుమారు రూ.7 కోట్ల మేర అప్పులు చేసి ఐపీ దాఖలు చేసినట్లు సమాచారం. బాధితుల వివరాల మేరకు పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులో నివాసం ఉంటున్న శివకాశి రెడ్డిఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందారు.ఆయన భార్య సావిత్రమ్మ చీటీలు వడ్డీల వ్యాపారం నిర్వహించేవారు. వారి ఇద్దరు కుమారులు అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ప్రజల నుంచి చీటీల డబ్బులు,వడ్డీ ల పేరుతో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నరని కొన్ని రోజుల నుంచి ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారని బాధితులు తెలిపారు. 63 మంది బాధితుల నుంచి సుమారు 6 కోట్ల 31 లక్షల పైచిలుకు అప్పు తీసుకున్నట్లు సమాచారం. కొందరు బాధితులకు కోర్టు నుంచి ఐపీ సంబంధిత నోటీసులు అందినట్లు సమాచారం తెలిపారు.**డీఎస్పీని ఆశ్రయించిన బాధితులు** తమకు ఇవ్వాల్సిన డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, సీఐ శ్రీరామ్‌లను కలిసి ఫిర్యాదు చేశారు.శివకాశి రెడ్డి,సావిత్రమ్మలు చీటీలు వడ్డీల వ్యాపారం నడుపుతూ తాము చీటీలను పాడుకున్నా కానీ డబ్బు ఇవ్వకుండా తమకు మాయమాటలు చెప్పి అప్పు తీసుకున్నారని,తమ దగ్గర నుంచి తీసుకున్న డబ్బును అమెరికాలో ఉన్న వారి కుమారులకు చేరవేసి తమకు ఐపి పిటిషన్ ను నోటీసులను పంపించడం జరిగిందన్నారు.వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు డిఎస్పి అని కోరారు. విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని వారికి డి.ఎస్.పి హామీ ఇచ్చారు.

# త్రాగునీటిని పొదుపుగా వినియోగించండి

**నగర ప్రజలకు కేఎంసి ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజ్ఞప్తి**




**కడప అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 01:** – పెన్నా నదిలో అడుగంటిన నీటి స్థాయిలు.. కడప నగరంపై తీవ్ర ప్రభావం చూపుతోందని.. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నగర ప్రజలందరూ త్రాగునీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని కడప నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జలవనరుల శాఖ అధికారులు జూలై 31న మైలవరం జలాశయం నుంచి 200 క్యూసెక్కుల నీటిని పెన్నా నదిలోకి విడుదల చేసినప్పటికీ, ఆ నీరు కడప నగరానికి చేరుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల అప్పటి వరకు త్రాగునీటి వినియోగంలో ప్రజలు మితంగా వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితిలో కూడా నగరంలో రోజు మార్చి రోజు యథావిధిగా త్రాగునీటి సరఫరా కొనసాగుతుందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని సరఫరా సమయాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి యజమాని అవసరమైన మేరకే నీటిని వినియోగించి, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. త్రాగునీటితో వాహనాలు కడగడం, ఇళ్ల ప్రాంగణాలను శుభ్రం చేయడం, తోటలకు వృధాగా పోయడం వంటి అవసరం లేని వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగిస్తే నగరంలోని చివరి ప్రాంతాల వరకు త్రాగునీరు సమానంగా అందే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక బాధ్యతతో నీటిని సంరక్షించి అందరికీ త్రాగునీరు అందేలా సహకరించాలని నగర ప్రజలకు కేఎంసి ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# తల్లి పాలే శిశువుకు తొలి టీకా: వైద్యాధికారుల పిలుపు

**- ఆగస్టు 17 వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు**

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా స్థానిక కోనేటి కాల్వ వీధి, వినాయక నగర్ అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. భరత్ నారాయణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల, మేధో వికాసం, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడంలో తల్లిపాలు అత్యుత్తమ ఆహారమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. శిశువు పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించాలని, పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి టీకా వంటివని, ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచి అనేక ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయని వివరించారు. జననం నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో నీరు, తేనె లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పౌష్టికాహారాన్ని ప్రారంభించి, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం శ్రేయస్కరమని తెలిపారు.తల్లిపాలు శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎంతో మేలు చేస్తాయని, ప్రసవానంతరం త్వరగా కోలుకోవడానికి, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి, తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ప్రమాదకరం: వైవియువిసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్






**కడప, మన జనప్రగతి, ఆగస్టు,01:** తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనుకునే బాధ్యతాయుతమైన పౌరులు ఎవ్వరూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్బోధించారు.శనివారం యోగి వేమన యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ప్రాంగణంలోని సురభి సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'నషా ముక్త భారత్' జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తొలుత వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజల్వన చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ స్వామి వివేకానందన ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు .దేశానికి మంచి చేయాలనుకునే యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లరని అభిప్రాయం వ్యక్తం చేశారు.భారతదేశం మెరుగైన యువ సమాజంగా రూపుదిద్దుకోవాలంటే యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. యువతలోని ప్రతిభలను వెలికి తీసేందుకు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ యువతి,యువకులకు, విదార్థులకు పోటీలు నిర్వహించడం శుభ పరిణామన్నారు. సమాజంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. మై భారత్ కేంద్ర యువజన జిల్లా అధికారి దీపక్ జేమ్స్ మాట్లాడుతూ.... యువతలోని పోటీ తత్వాన్ని ,ప్రతిభను వెలికి తీసేందుకు 'నషా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు, యువత వారి యొక్క శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారన్నారు. గంజాయి,కొకైన్ సేవించడంతో ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. మత్తు పదార్థాలకు ఎల్లవేళలా దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. స్టెప్ సీఈవో బి.వి ప్రసాద్ రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావడం వలన కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజానికి యువత మేలు చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన భారతదేశాన్ని స్థాపించేందుకు యువత ముందడుగు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన యువతి యువకులకు ఫోక్ డాన్స్, షార్ట్ ఫిలిమ్స్, నాటక ప్రదర్శన, పోయెట్రీ, డ్యాన్సుల ప్రదర్శన, పెయింటింగు పోటీలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందుల ఏరియా ఏపీ రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి 01:-** స్థానిక రైతు సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పులివెందుల ఏరియా సమితి సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎమ్.వి.సుబ్బారెడ్డి తెలిపారు.గౌరవాధ్యక్షులు గా బి.వెంకటరాములు,అధ్యక్షుడు గా రామిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సింగం మల్లికార్జున రెడ్డి,ఉపాధ్యక్షులు గా జి.వి.సురారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సహాయ కార్యదర్శులు గా రాజమోహన్,శ్రీనివాస్ రెడ్డి,సమితి సభ్యుడు చాంద్ బాషా ను నూతన కార్యవర్గం గా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో సాగునీటి కొరతను తీర్చడంతో పాటు, రైతులు ప్రధానంగా సాగు చేసే అరటి, బత్తాయి పంటలకు గిట్టుబాటు ధర లభించేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల హక్కులు,సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.చంద్రశేఖర్,సీపీఐ ఏరియా నాయకులు రూపకాంత్,సుభాన్ బాషా మరియు ఇతర రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. కూటమి పాలన రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు శనివారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ 34వ వార్డులో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని పేర్కొంటూ, ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పెంపు, మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్లలో రూ.5కే భోజనం, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ప్రయోజనం కల్పిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టీడీపీ కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్. జబివుల్లా, అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్రరావు, జనసేన నాయకులు, క్లస్టర్ ఇన్చార్జి బేపారి అరీఫ్, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం



**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 01:-** గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు వీబీజీరామ్‌జీ పథకం కింద నర్సరీల్లో 1.20 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు చిట్వేలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరజ్ కుమార్ తెలిపారు. శనివారం చిట్వేలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కార్యాలయంలో మాట్లాడుతూ వర్షాకాలంలో పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పండ్లతో పాటు నీడనిచ్చే వివిధ రకాల మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నామని తెలిపారు. జామ, ఉసిరి, నేరేడు, గంగరావి జాతుల మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయించిన పరిమితి మేరకు మొక్కలను అందజేస్తామని, గ్రామాల్లో పచ్చదనం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. రహదారుల వెంట చేపట్టే అవెన్యూ ప్లాంటేషన్‌కు అవసరమైన మొక్కలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఫారెస్ట్ రేంజర్ ధీరజ్ కుమార్ కోరారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

**- రైతు సంఘం, సీపీఐ డిమాండ్**




**దేవనకొండ, మన జనప్రగతి, ఆగస్టు 01:-** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కర్నూలు జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం దేవనకొండ మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించిన వారు, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని, కరువుతో ఇబ్బందులు పడుతున్న ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.కార్యక్రమంలో రైతు సంఘం, సీపీఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలి

**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 01:-** త్వరలో రానున్న స్థానిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని భారతీయ జనతా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని బిఎల్ఎ 1 గడ్డం చంగల్ రాజు అన్నారు. చిట్వేలి మండల అధ్యక్షుడు బాపూజీ అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మండల సీనియర్ నాయకులు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్‌చార్జి డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, నియోజకవర్గ మహిళా మోర్చా ఇన్‌చార్జి కుప్పాల జ్యోతి, నాగేశ్వర రాజు, వెంకటేశ్వర నాయుడు, మండల ప్రధాన కార్యదర్శులు ఆదిలక్ష్మమ్మ, సురేష్ రాజు, శక్తి కేంద్ర ప్రముఖులు, మండల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతి ఇచ్చేంతవరకు చేపల వేట నిషేధం

**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 01:-** చిట్వేలి మండలం యల్లమరాజు చెరువులో నూతనంగా అనుమతి ఇచ్చేంతవరకు ఎవరైనా చేపలను వేటాడితే కఠినచర్యలు తప్పవని మత్స్య శాఖ మండల స్థాయి అధికారి శంకరయ్య హెచ్చరించారు. శనివారం చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కు తగిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో చేపలు పట్టడానికి సొసైటీ వారు, యానాదులు చెరువులోకి దిగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల 2026 తేదీన సొసైటీ లైసెన్స్ కాలపరిమితి ముగిసిందని, మరలా వారు పునరుద్ధరణ చేసుకునేంతవరకు చెపల వేట కొనసాగించేందుకు అనుమతి లేదన్నారు. సొసైటీలో సభ్యత్వం కావాలంటే సొసైటీ వారు తీర్మానం చేసి, ఉన్నతాధికారుల అనుమతితో సభ్యత్వం పొందవచ్చని శంకరయ్య తెలియ జేశారు.

మనజనప్రగతి
02- 08 - 2026


# వేముల వెలుగు కార్యాలయానికి తాళాలు..మధ్యాహ్నం ఒంటి గంటకే ఖాళీ..!

**పని వేళల్లో సిబ్బంది గైర్హాజరుపై ప్రజల ఆగ్రహం**

**కనీసం ఒక్కరంటే ఒక్క సిబ్బంది లేకపోవడం ఎంత దౌర్భాగ్యమంటూ ఆవేదన**

**వివిధ పనుల కోసం వచ్చి నిరాశతో వెనుదిరిగిన మహిళా సంఘాల సభ్యులు**

**విధి నిర్వహణపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్..!**







**వేముల మన జనప్రగతి ఆగస్టు 01:-**వేముల మండల కేంద్రంలోని వెలుగు (సెర్ప్) కార్యాలయం శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకే పూర్తిగా తాళాలు వేసి ఉండడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ప్రభుత్వ కార్యాలయం పని వేళల్లోనే మూసివేసి ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన మహిళా సంఘాల సభ్యులు,గ్రామీణ ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.ప్రభుత్వ కార్యాలయాలు నిర్ణీత పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, మధ్యాహ్నం ఒంటి గంటకే కార్యాలయానికి తాళాలు వేసి ఉండడంపై పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.కార్యాలయంలో ఏపీఎం సహ సిబ్బంది ఎవరూ కనిపించకపోవడం గమనార్హం. కనీసం ప్రజలకు సమాచారం ఇచ్చేందుకు లేదా కార్యాలయానికి వచ్చే వారి సమస్యలను తెలుసుకునేందుకు ఒక్కరంటే ఒక్క సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం ఎంత దౌర్భాగ్యమని మహిళా సంఘాల సభ్యులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ పనుల కోసం దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చిన మహిళా సంఘాల సభ్యులు తాళాలు వేసి ఉండడాన్ని చూసి నిరాశ చెందారు. కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో, సిబ్బంది ఎక్కడ ఉన్నారో చెప్పేందుకు కూడా ఎవరూ లేకపోవడంతో వారు తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు తెలిపారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో పని వేళల్లో కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేకపోవడం బాధాకరమని పలువురు మండిపడ్డారు.గ్రామీణ మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం వెలుగు శాఖ ద్వారా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహిళా సంఘాలకు రుణాలు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్యాలయం పని వేళల్లోనే మూసివేయడం వల్ల ప్రభుత్వ సేవలకు ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారా..? లేక ఇతర అధికారిక పనుల నిమిత్తం బయటకు వెళ్లారా..? అనే అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయం ఎందుకు మూసివేయబడిందో, సిబ్బంది ఎక్కడ ఉన్నారో ఉన్నతాధికారులు విచారించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.**ప్రజల డిమాండ్..**పని వేళల్లో ప్రభుత్వ కార్యాలయాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, అధికారులు, సిబ్బంది హాజరుపై ఉన్నతాధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రభుత్వ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా వెలుగు కార్యాలయ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,మహిళా సంఘాల సభ్యులు కార్యాలయానికి వచ్చిన సమయంలో కనీసం సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పులివెందుల శ్రీవారి ఆలయంలో వైభవంగా 'విరాట పర్వ' పఠనం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 01:-** పులివెందుల పట్టణంలోని శ్రీ వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం 'విరాట పర్వ' పఠన కార్యక్రమం 19వ రోజుకు చేరుకుంది.శ్రీ వెంకటరమణస్వామి ఆలయ కమిటీ మరియు శ్రీమద్భగవద్గీత ధర్మ ప్రచార కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో వైభవంగా కొనసాగుతోంది.సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ గతనెల (జూలై) 15న ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక మహా యాగం ఈ నెల (ఆగస్టు) 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు.శనివారం వేముల మండలం, గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గంగిరెడ్డి విరాట పర్వ పఠనం చేశారు.అనంతపురం జిల్లా,బెలుగుప్ప మండలం, నక్కలపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి తమ మధురమైన గొంతుతో భక్తులకు అర్థమయ్యేలా వ్యాఖ్యానం అందించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. శ్రీమద్భగవద్గీత ధర్మ ప్రచార కమిటీ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## జాతీయ కరాటే పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన డాక్టర్ కోలా ప్రతాప్

**• జపాన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 01:-** జాతీయ కరాటే పోటీల్లో స్వర్ణ పతకం సాధించి జపాన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు డాక్టర్ కోలా ప్రతాప్ ఎంపికైయ్యారు.మైసూర్ (కర్ణాటక)భారతీయ మార్షల్ ఆర్ట్స్ రంగంలో డాక్టర్ కోలా ప్రతాప్ అద్భుత ప్రతిభతో సరికొత్త రికార్డు సృష్టించారు. జూలై 25, 26 తేదీల్లో కర్ణాటకలోని మైసూర్, ఛాముండి విహార్ ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 29వ ఆల్ ఇండియా షితోర్యు కరాటే ఛాంపియన్‌షిప్-2026 లో అద్భుత ప్రదర్శన కనబరిచారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో, వెటరన్ కేటగిరీ (4049 సంవత్సరాల విభాగం)లో పోటీపడిన డాక్టర్ కోలా ప్రతాప్ తన ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు.డాక్టర్ కోలా ప్రతాప్, జపాన్‌లోని యోకోహామా నగరంలో సెప్టెంబర్ 21 నుండి 29, 2026 వరకు జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన "వరల్డ్ షితోర్యు కరాటే ఛాంపియన్‌షిప్-2026" లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అధికారిక అర్హత సాధించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోలా ప్రతాప్ మాట్లాడుతూ "మన దేశం తరఫున జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించడం ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది అన్నారు. ఇప్పుడు నా దృష్టి అంతా సెప్టెంబర్ 21 నుండి 29 వరకు జపాన్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పైనే ఉంది అని తెలిపారు. కరాటే పురిటిగడ్డ అయిన జపాన్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, మన దేశానికి మంచి పేరు తెచ్చేందుకు మరింత తీవ్రంగా శ్రమిస్తానన్నారు. డాక్టర్ కోలా ప్రతాప్ సాధించిన ఈ విశేష విజయం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు, మార్షల్ ఆర్ట్స్ సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.జపాన్‌లో జరిగే ప్రపంచ పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా

**- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన**



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 01:-**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రగిరి, ఉద్దేహాల్ గ్రామలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ముఖ్యంగా గర్భిణులు,బాలింతలు, గ్రామస్థులను ఉద్దేశించి తల్లిపాల ప్రాముఖ్యతపై వైద్య సిబ్బంది వివరించారు,ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుపుకోవాలని,శిశువు జన్మించిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించాలని సూచించారు,ముర్రుపాలలో ఉండే కొలాస్ట్రం శిశువుకు తొలి టీకా వంటిదన్నారు,ఇది వ్యాధి నిరోధక శక్తిని పెంచి శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకూడదని, అనంతరం అదనపు పౌష్టికాహారం ప్రారంభించాలని వివరించారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదం తగ్గడంతో పాటు తల్లి..బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని, శిశువుల శారీరక,మానసిక వికాసానికి తల్లిపాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రాధమ్మ,నాగమణి,ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,వెంకటరమణ, జానకి,ఆశాలు మరియు అంగన్వాడీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## నేమకల్లు ఆంజనేయస్వామికి విశేష పూజలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 01:-** మండల పరిధిలో నేమకల్లు గ్రామంలో అత్యంత ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రమైన బాల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు,తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్ చార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి,పంచామృతాభిషేకం,కుంకుమార్చన,ఆకుపూజ, ప్రత్యేక అర్చనలు నిర్వహించి పట్టువస్త్రాలు,పుష్పాలతో సుందరంగా అలంకరించారు, అంజన్న స్వామి దర్శనం కోసం ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు,అనంతరం అన్నదాత కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఆలయ పరిసరాలు అంతయు భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది.

## టిడిపి ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప టౌన్ మన జనప్రగతి ఆగస్టు 01:-** కడప నగరంలోని 48వ డివిజన్ చౌటపల్లి లో నిర్వహించిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం డివిజన్ ఇంచార్జి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికీ గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వీరారెడ్డి, సుబ్బరాయుడు, ఓబయ్య, సుధాకర్, వీరారెడ్డి, చిట్ట శివారెడ్డి, మన్సూర్ అలీఖాన్, రెడ్డయ్య యాదవ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 01:-** పులివెందుల మండలం కనంపల్లి గ్రామ సమీపంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి వివరాలను గుర్తించేందుకు పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నట్టు తెలిపారు. వివరాలలోకి వెళితేపులివెందుల మండలం కనంపల్లి గ్రామం సమీపంలో శనివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉంటుందనిపోలీసులు తెలిపారు.గత మూడు రోజులుగా కనంపల్లి పరిసర ప్రాంతాల్లో ఆయన సంచరిస్తున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందినట్లు వెల్లడించారు.మృతుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పులివెందుల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు(సెల్:9121100548) లేదా ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర రెడ్డి (సెల్: 9441153697)ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.మృతుడి వివరాలు తెలియజేసిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

## స్కౌటింగ్‌తో విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వం పెంపొందుతుంది: ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 01:-** ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి స్కౌట్ స్కార్ఫ్‌ను ధరింపజేశారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్కౌట్ స్కార్ఫ్ సాహసం, ఐక్యత, సేవాభావం, క్రమశిక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సమాజ సేవ పట్ల అంకితభావం పెంపొందించడంలో స్కౌట్ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్కౌట్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. న్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డా. కె. సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా. అనురాధలను కూడా స్కౌట్ ప్రతినిధులు కలిసి స్కార్ఫ్‌ను ధరింపజేసి ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ విశిష్టతను వివరించారు.



## అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం - అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి**

**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 01:-** అన్నమయ్య జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో మామిడి, టమోటా, కరివేపాకు, సన్‌ఫ్లవర్ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, తంబళ్లపల్లిలో టమోటా, బొప్పాయి, వరి/ఇతర పంటలు, కూరగాయల పంటలు నష్టపోయారని పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో టమోటా, బొప్పాయి, మామిడి పంటలు, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లో మామిడి, బొప్పాయి, టమోటా, వరి తదితర పంటలు వర్షాభావంతో దెబ్బతిన్నాయని వివరించారు.పంటలు పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే ఎకరాకు రూ.2 లక్షల నష్టపరిహారం పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సూరెన్స్ సొమ్ము వెంటనే విడుదల చేయాలని, పంట రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని రంగారెడ్డి ఇరు ప్రభుత్వాలను హెచ్చరించారు

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174